# ప్రేమకు మించిన విద్య మరొకటిలేదు

**ప్రేమస్వరూపులైన విద్యార్థులారా!**

జీవితము చాలా విలువైనటువంటిది, పవిత్రమైనటువంటిది మరియు జీవించతగినటువంటిది. మానవ జీవితములో ప్రధానముగా వుండవలసినటువంటిది, మానవత. మానవత లేకుండాపోతే మానవుడే కానేరడు. మానవత అనగా యేమిటి? మానవత్వములోయున్న దివ్యత్వము యేమిటి? మానవునియొక్క గమ్యము యేమిటి? మానవునియొక్క లక్ష్యము యేమిటి? ఈ విధమైనటువంటి ప్రశ్నలు సాధారణముగా మానవుడు వేసుకొనటంలేదు. మానవుడు జగత్తునందు పుట్టి, పెరిగి, చదివి, సంపాయించి సుఖశాంతులతో జీవితము గడపాలని అనుకుంటున్నాడు. కాని, మానవుడు ఆశించినట్టి ఆనందము ఈ ప్రాకృతమైన జగత్తునందు యున్నదా, లేదా అందుకోగలుగుతున్నాడా అంటే తాత్కాలికమైన సంతోషము కలగవచ్చును. మానవుడు మాత్రం శాశ్వతమైన ఆనందాన్ని అనుభవించాలని ఆశిస్తున్నాడు.

**మానవునకు సమత్వము చాలా అవసరం**

ఈ జగత్తులో ఎక్కడచూచినా కులమతమైనటువంటి, రాజకీయమైనటువంటి, సాంఘికమైనటువంటి, ఆధ్యాత్మికమైనటువంటి భేదములే కనుపిస్తున్నవి. భేదములు ఎక్కడ యుండునో అక్కడంతా భయముంటున్నాది. భేదములున్నచోటే బాధలుకూడా కలుగుచుంటాయి. ఈనాడు జగత్తుయొక్క వ్యవహారము యేవిధముగా యుంటున్నాది? క్షణక్షణముకూడను భయభ్రాంతులతో మానవుడు జీవిస్తున్నాడు. బజారుకు పోవాలంటే భయము, ఇంటిలో వుండాలంటే భయము, బస్సులో పోవాలంటే భయము, బండిలో పోవాలంటే భయము. ఈ భయభ్రాంతులు యెప్పుడు మనకు తప్పుతాయి? మానవునిలో యేనాడు దివ్యత్వము అభివృద్ధి అవుతుందో ఆనాడు భయము దూరమవుతుంది. ఎక్కడ దోషముంటుందో అక్కడ భయముంటుంది. మానవునియందు అనేకరకములైన

srisathyasaivahinimrutam

దోషములు యేర్పడుతున్నాయి. ఈనాటి చదువుసంధ్యలయొక్క ప్రభావము కేవలము తలను మాత్రమే అభివృద్ధిపరుస్తుంది. నిరంతరము మేధాశక్తిని మాత్రమే అభివృద్ధి పరుచుకుంటున్నారు. తెలివితేటలు మనకు భగవంతునియొక్క ప్రసాదములు. మానవుడు ఈ తేలివితేటలను సరిగా వుపయోగించుకుంటున్నాడా? సక్రమమైనవిగా మనము అనుభవిస్తున్నామా? లేదు, వీటిని మనము దుర్వినియోగపెడుతున్నాము. ఈనాడు విద్యార్థులలో తెలివితేటలు బాగుగా పెరిగిపోతున్నాయి. వాటిని చక్కగా వుపయోగ పెడుతున్నారా? లేదు. ఈ knowledge ని skill చేసినప్పుడే balance అవుతుంది. మానవునకు balance చాలా అవసరం. జీవితములో తెల్లవారి మొదలు రాత్రివరకు మానవుడు balance తోనే జీవిస్తున్నాడు. అదేవిధముగా మనసునకుకూడా balance వుంటుండాలి. దానినే సమత్వము అన్నారు. ఈ సమత్వము లేకపోవటంవల్లనే అనేక విధములైనట్టి అపోహలకు గురి అవుతున్నాడు. తద్వారానే depression మరియు confusion కి దారి తీస్తుంది. మనసుయొక్క స్వభావము చంచలమైనట్టిది.

**విద్య విజ్ఞానముకొరకు, కృషి కూటికొరకు**

సంకల్ప, వికల్పములతో కూడినటువంటిది మనసు. The proper study of mankind is man అన్నారు. Thoughts, Words and Action ఈ మూడింటిని ఏకంచేసినప్పుడే చిత్తశుద్ధి ఏర్పడుతుంది. ఈనాడు మన thoughts వేరుగా వున్నవి. మన సంభాషణ వేరుగా వుంటున్నది. ఈ రెండింటికి విరుద్ధమైన కార్యములు మనము చేస్తున్నాము. కనుకనే యిక్కడ balance తప్పిపోతూవున్నది. మన తెలివితేటలను skill చేస్తే balance గా వుంటుంది; కాని, మనము kill చేస్తున్నాము. చదువు అంటే యేమిటి? What is the purpose of education? Education is for life and not for living. What is the aim of education? education is qualification of mind not collection of thoughts. కనుకనే మన eduction system యేవిధముగా వుంటుండాలంటే ఈనాడు మానవత్వములోపల మనస్తత్వాన్ని సక్రమమైన మార్గములో ప్రవేశపెట్టాలి. విద్య అనగా కేవలము గ్రంథపరిచయమేనా, డిగ్రీలు సంపాయించటమేనా, దీనిద్వారా ఉద్యోగాలు సంపాయించటం విద్యయగునా? కాదు, కాదు. విద్య అనగా మానవత్వాన్ని అర్థము

sri sathyasai vahini amrutam

చేసుకోవటం. విద్య విజ్ఞానముకోసం. కృషి కూటికోసం. పొట్టకోసం విద్యకాదు. విద్య అనేది మొదట తలకు చేరాలి. తలనుండి హృదయానికి రావాలి. హృదయంనుండి చేతిలోనికి రావాలి. దానినే EHV అన్నారు. కాని, నేను ఒప్పుకోను; దానికి 3HV అంటాను. Head, Heart, Hand. ఈ విషయాన్ని మనము తలలో ప్రవేశపెట్టుకోవాలి. ఇక్కడ descrimination చెయ్యాలి. అది మంచినా లేదా చెడునా, తప్పా లేదా ఒప్పా? అని విచారించాలి. ఒకసారి నీ మనసుకు నమ్మకము కలిగినట్లైతే నీవు హృదయానికి చేర్చుకోవాలి. అదే conscience. అప్పుడు నీవు క్రియలో ప్రవేశించాలి. ఏమిటి తలుస్తావో దానిని క్రియలో ప్రవేశపెట్టటము చాలా దోషము. ఏమిటి తలుస్తావో దానిని descrimination చెయ్యాలి. తరువాతనే duty లో ప్రవేశించాలి. ఈ మూడింటి యేకత్వమే నిజమైన మానవత్వము.

**భూత భవిష్యద్వర్తమానములందు మారనిదే సత్యము**

ఈనాడు సత్యానికి చాలా విధములైనటువంటి భాష్యములు చెబుతున్నారు. ఉన్నది ఉన్నట్లు, విన్నది విన్నట్లు, చూచినది చూసినట్లు చెప్పటం సత్యమనుకుంటున్నారు. ఇది నిజమైన సత్యం కాదు. సత్యమనగా 'త్రికాలభాద్యమ్ సత్యమ్'. భూత, భవిష్యత్, వర్తమాన కాలములందు మారనటువంటిదే సత్యము. దానినే transparent truth అంటారు. ఈనాడు జగత్తులో చూచినటువంటిది, బాహ్యమైనటువంటి సత్యము. సామాన్యమైనటువంటి, ప్రాకృతమైనటువంటి సత్యము. ఆధ్యాత్మికమైనటువంటి సత్యము ఆత్మ. అదే మన నిజమైనటువంటి సత్యము. అక్కడనుండి ఆ conscience నుండి రావాలి. ఈ conscience యెక్కడనుండి వచ్చింది? దీనినే awareness అంటారు. ఈ conscious, consciousness నుండి వచ్చింది. ఈ consciousness సర్వత్రా నిండినటువంటిది. దీనినే భగవద్గీత 'సర్వతః పాణిపాదం తత్ సర్వతోక్షి శిరోముఖం సర్వతః శ్రుతిమల్లోకే సర్వ మావృత్య తిష్టతి' అని వర్ణించింది. భూత, భవిష్యత్ వర్తమానములలో మారనటువంటిది సత్యము. ఉన్నది ఉన్నట్లు, విన్నది విన్నట్లు, చూచినది చూచినట్లు చెప్పడం కేవలము నిజం. నిజమనగా నీవు చూచినప్పుడు యేవిధముగా వుండునో ఆ వున్నదానిని వర్ణించటం. నిజాన్ని

srisathyasaivachanamrutam

సత్యమనటం సరికాదు. Truth is GOD. ఈ సత్యము హృదయమునుండి రావాలి.

**నియమం లేకపోతే జీవితమే వ్యర్థమైపోతుంది**

నేను ఎప్పుడూ విద్యార్థులకు చెబుతుంటాను. Education is 4Fs. Follow the Master. Who is the Master? your conscious is the Atma, GOD and Master. Face the Devil. Fight to the End. Finish the Game. This is true education. కాని, ఈనాటి education అంతా agiitation. దీనివల్ల యేమాత్రం సుఖములేదు. ఈనాడు మానవుడు eduction లోపల చాలా అభివృద్ధి కావాలని ప్రయత్నిస్తున్నాడు. కాబట్టి, ఈనాటి education system మారినప్పుడే దేశము బాగుపడుతుంది. ప్రపంచములో మనము గొప్ప గొప్ప గుణవంతులైనట్టి యువకులను తయారుచేయాలి. రేపటి లీడర్లు వారు. అలాంటి పవిత్రమైన భావాలు మొట్టమొదట తల్లితండ్రులు ఇంటివద్ద నేర్పాలి. ఎందుకంటే మొదటి గురువులు, తల్లితండ్రులే. తల్లితండ్రులు సరియైన రీతిలో నడచుకుంటే పిల్లలుకూడా దానిని అనుసరిస్తారు. కనుక, ఇది తల్లితండ్రులనుండి ప్రారంభం కావాలి. Education in Human Values. Education is not different from Human Values, education is equal to Human Values. అప్పుడే మనకు ధైర్యం, సాహసం, శాంతి లభిస్తుంది. ఈనాడు మానవుడు దోషములవలన భయాందోళనలతో వుంటున్నాడు. కనుక, మనము ఈ భయములను, భేదములను దూరము చేయాలి. దీనికి ఒకవిధమైన నియమనిష్ఠలుకూడా వుండాలి. నియమము లేకపోతే జీవితమే వ్యర్థమైపోతుంది. కాని, ఈనాడు ప్రభుత్వములో నియమములే లేవు.

**కాలాన్ని హస్తగతము చేసుకుంటే కాయము మన వశములో ఉంటుంది**

సమయాన్ని మనము వృథా చేయకూడదు. Dont waste time. Time waste is Life Waste. అన్నీ కాలముపైనే ఆధారపడివుంటున్నాయి. కాలముతో కూడినటువంటివారము కనుకనే ఈ దేహమునకు 'కాయము' అని పేరు వచ్చింది. కాలాన్ని మనము హస్తగతము చేసుకుంటే కాయము మన వశములో వుంటుంది. ఈనాడు మనసు కంట్రోలులో లేదు. శరీరము కంట్రోలులో లేదు. ఇంద్రియములు కంట్రోలులో లేవు. అన్నీ అన్‌కంట్రోల్డుగా వుంటున్నవి. ఎంతటి కొత్త కారు అయినప్పటికి బ్రేకులు లేకపోతే అన్‌కంట్రోలు అయిపోయి

srisathyasaivahini.org

ప్రమాదానికి దారితీస్తుంది. మన జీవితము చాలా విలువైనటువంటిది, పవిత్రమైనటువంటిది, సౌజన్యమైనటువంటిది, సౌశీల్యమైనటువంటిది. ఇలాంటి జీవితానికి కంట్రోలు లేకపోతే వ్యర్థమైపోతుంది. పశువులకు, మృగములకు, పక్షులకు, క్రిములకు కన్నులు, ముక్కు, నోరు, చేతులు వుంటున్నవి. మనకు వుంటున్నాయి. అవీ చూస్తున్నాయి, మనం చూస్తున్నాం. అవీ తింటున్నాయి, మనం తింటున్నాం. మానవునిలోయున్న ప్రత్యేకమైన విశిష్టత యేమిటి? పశుపక్ష్యాదులు బాహ్యాన్ని చూస్తున్నాయి. కాని మానవుడు చదువువలన అంతర్ముఖమైనటువంటిదానినికూడ యోచన చేయాలి.

**నీతి నిజాయితి లేకపోతే మానవుడేకాదు**

అంతర్ముఖమైనదానిని తెలుసుకోటమే knowledge అన్నారు. దీనినే ప్రజ్ఞ అన్నారు. ప్రజ్ఞ అనగా అంతఃకరణనుండి బయలుదేరి తెలివితేటలలో ప్రవేశించి మన నోటిద్వారా బయటకు వస్తుంటుండాది. మూడింటియందు వుండినటువంటిది కనుక దీనిని Constant Integrated Awareness అన్నారు. అదే ప్రజ్ఞ. వేదమునందు 'ప్రజ్ఞానం బ్రహ్మ' అన్నారు. ప్రజ్ఞ అనగా చాలా చౌకయైనట్టి అర్థమును తీసుకుంటున్నాము. ప్రజ్ఞ అనగా తెలివితేటలు అనుకుంటున్నాము. ఈ తెలివితేటలు కేవలము యుక్తికి, స్వార్థానికి, స్వప్రయోజనానికి మాత్రమే వినియోగమవుతున్నాయి. కనుక మానవత్వము లోపల స్వార్థము, స్వప్రయోజనము త్యజించాలి. 'నకర్మణా నప్రజయా ధనేన త్యాగేనైకే అమృతత్వ మానసుః ' అన్నారు. ఈ త్యాగమునందుకూడను నీతికావాలి. మానవునకు నీతి, నిజాయితి రెండు నేత్రములవంటివి. ఈ రెండు లేకపోతే మానవుడేకాదు. కేవలము ఆకారమానవుడే కాని ఆనందమానవుడుకాదు. That is the secret of happiness. Happy Happy Happy అనుకుంటున్నాము. Happiness is union with GOD. You are GOD, you are not a man. This my body, this is my mind, this is my Chitta, this is my Buddi, this is my Antahkarana, this is my Indriya. But who am I? Put a question ఈ ప్రశ్న ఎవ్వరుకూడా వేయడంలేదు. I am not a body, I am seperate from body. 'I' is the witness for all. అదే సాక్షీభూతం. అదే ప్రజ్ఞానం. అదే Awareness. అదే అన్నింటికి



srisathyasaivachanamrutam

నాయకత్వాన్ని వహించినట్టి ఆత్మతత్త్వము. సముద్రములో అనేక అలలు వస్తున్నాయి. ఒక్క అలవుండినట్లు ఇంకొక అల వుండదు. తరంగములలో భేదము కనిపిస్తున్నది. ఇన్ని తరంగములు వుండినప్పటికి జలమునుండి వేరు కావడంలేదు. సముద్రమునకు, అలలకు వ్యత్యాసము లేదు. సముద్రమును వదలి అలలులేవు. అలలులేకుండ సముద్రములేదు. అదేరీతిగనే ఈ విశ్వము గొప్ప సంసారమనేటువంటి సముద్రము. ఒక్కొక్క మానవత్వమనేటువంటిది ఒక్కొక్క అల. రూప నామములలో వ్యత్యాసముంటుండాది. అన్నింటియందువున్న దివ్యత్వము ఒక్కటే! అదే ఆత్మతత్త్వము జలస్వరూపముగా వుంటున్నది.

**నీటియందె పుట్టి నీటనే తేలుచు**
**నీటియందడంగు నీటి బుడగ**
**నరుడు బుద్బుదంబు నారాయణుడు నీరు**
**ఉన్నమాట తెలుపుచున్న మాట**

కనుకనే God is everywhere. No caste, no colour, no region, you are also God. 'ఏకోవసి సర్వభూతాంతరాత్మ'. అన్ని మతములు అంగీకరిస్తున్నాయి. All are brothers, all are one. Be alike to everyone. ఈ విధమైనటువంటి భావము రావాలి. ఈ సమత్వము వచ్చినప్పుడే సమాజము చాలా గొప్పగా వుంటుంది. ఇది ఒక పుష్పము. పుష్పమనగా అనేక రేకలు చేరినటువంటిది. పువ్వు లేకపోతే రేకలులేవు. రేకలు పుష్పమునకు అలంకారమును అందిస్తుండాయి. రేకలకు పువ్వు ఆధారాన్ని చేకూరుస్తున్నది. సమాజముకూడా పుష్పమువంటిది. అనగా ప్రతి వ్యక్తికూడా సమాజమునకు రేకవంటివాడే! దీనికి దివ్యత్వమువంటి పుష్పము ఆధారము. వ్యక్తిలేకపోతే సమాజము లేదు. సమాజము లేకపోతే వ్యక్తి జీవించలేడు. అనేకత్వములోని ఏకత్వమును గుర్తించటమే సమాజము. సమాజమనగా 'సమ్', 'ఆజము'. 'సమ్' అనగా ఏకత్వము. 'ఆజము' అనగా బలము. అనగా ఏకత్వముగా నడచటమే సమాజము. ఇది నిజమైన సమాజము. కాని, ఈనాడు ఎవరికి వారే! కలసివుంటె కలదు మోక్షము.

srisathyasaivachanamrutam

**ఈనాడు హృదయ పరివర్తన కావాలి**

భారతదేశములో ఐకమత్యము చాలా అవసరము. ఒక ఇంటిలో నలుగురు అన్నదమ్ములు వుంటే నలుగురికి నాలుగు భావాలు. 'ముండే ముండే మతిర్భిన్నః' తలలు వేరుగా వుంటున్నకొలది తలంపులు వేరుగా వుంటున్నాయి. ఇది మంచిదికాదు. తలలు, తలంపులు వేరుగా వుండవచ్చును. కాని adjustment చాలా అవసరము. First understanding చేసుకుంటే adjustment easy అయిపోతుంది. భార్యాభర్తలమధ్య అవగాహన వుంటే ఎటువంటి విభేదాలు రావటానికి వీలులేదు. కాని, అవగాహన లేకపోతే గొడవలు ఆరంభమవుతాయి. అందరియందు దైవత్వమనేటి ఆత్మ వున్నది అనే అవగాహన వుంటే ఎటువంటి భేదములు రావు. ఇతరులు యేవిధముగా గౌరవిస్తే నాకు ఆనందమో నేనుకూడా అదేవిధముగా ఇతరులను గౌరవించాలి. నీవు మాత్రము ఇతరులను గౌరవించకుండా నిన్ను ఇతరులు యేవిధముగా గౌరవిస్తారు? Life is not a oneway traffic, give and take. నీవు హృదయాన్ని యివ్వాలి, తీసుకోవాలి. ఇది కేవలము ప్రేమయందు మాత్రమే సాధ్యమౌతుంది. కనుక, యీనాడు మనము విద్యార్థులయందు సోదరభావాన్ని పెంపొందించాలి. మానవతా విలువలు యీనాడు ఒక టెస్టుబుక్‌గా తయారుకావాలి. అయితే, మానవత్వము ఒక టెస్టుబుక్ కాదు. మానవత్వము హృదయమునుండి రావాలి. Book knowledge అనేది బయటనుండి కూరేది. కాని మానవత్వము మాత్రము లోపలనుండి వూరేది. కనుక knowledge అనేదానిని పెంచుకోవాలి. యీనాడు పుస్తకము, మస్తకములోనే మునిగిపోతున్నారు. కేవలము గ్రంథపరిచయము కాదు, కావలిసినది. ఆచరణలో వుండాలి. హెడ్‌లో వున్నదంతా పరీక్షలో వ్రాసి బుర్ర ఖాళీ చేసుకొని వచ్చేస్తున్నాడు. హెడ్ అనేది ఒక polaroid picture. దీనినుండి కాపీ చేయటానికి వీలులేదు. కాని హృదయము నెగెటివ్. నెగెటివ్‌నుండి ఎన్ని కాపీలైనా చేయవచ్చును. యీనాడు హృదయపరివర్తన కావాలి. మనసు మారాలి.

**మనస్సే అన్నింటికి మూలకారణం**

ఈ జగత్తులోపల మంచి, చెడ్డ అంటున్నాము. నా ఉద్దేశ్యములో మంచి, చెడ్డ

sri sathyasaivachanamrutam

అనేటువంటివి లేవు. మంచి, చెడులు మన మనసులో వుంటున్నవి. నీకు అయిష్టముగా వుండినపుడు దానిని 'చెడు' అంటున్నావు. నీకు యిష్టముగా వుండినపుడు ఎటువంటి దానినైనా 'మంచి' అంటున్నావు. 'మనయేవ మనష్యాణాం కారణం బంధమోక్షయోః' అన్నారు. కావున మనస్సే అన్నింటికి మూలకారణం. మనస్సనగా యేమిటి? కొందరు దీనిని భావనలతో కూడినటువంటిది అంటుంటారు. Bundle of desires is mind. మనము కోరికలను తగ్గించుకోవాలి. మనము ఒకరోజు ప్రయాణము చేయాలంటే చిన్న బేగు తీసుకువెళ్తాము. Life is a long journey. కనుకనే less luggage, more comfort, make travel a pleasure. మనము కోరికలనే luggage ని తగ్గించాలి, ఎంత తగ్గితే అంత హాయిగా వుంటాము. ఈనాడు ఏ వ్యక్తిని ప్రశ్నించినప్పటికిని I want peace, I want peace అంటుంటాడు. ఈ పదములో వుండినటువంటి అర్థాన్ని మనము discrimination చెయ్యాలి. I, want, peace ఇవి మూడు పదములు. మొదటిది 'I' అనగా నేను. రెండవది 'want' అనగా కోరికలు. మూడవది 'peace' అనగా శాంతి. శాంతి కావాలంటే మధ్యలో వున్న కోరికలను తీసివేయాలి. అప్పుడు నీకు శాంతి లభిస్తుంది. ఈ కోరికలే మన శాంతిని దూరము చేస్తున్నాయి. శాంతి, శాంతి! శాంతి అనేది బయట ప్రపంచములో లేదు. అది నీలోనే వుంటున్నది. లోనవున్న ఆనందాన్ని మనము అంతర్దృష్టిగా మార్చుకున్నప్పుడే ఆనందాన్ని అనుభవిస్తాము.

**భగవంతుడొక్కడే మనకు నిజమైన స్నేహితుడు**

దివ్యాత్మస్వరూపులారా! మనము ముఖ్యముగా confidence develop చేసుకోవాలి. దైవమును విశ్వసించాలి. కాని, దైవవిశ్వాసమును మనము కోల్పోయినాము. దైవము లేకపోతే జగత్తే లేదు. మనము గుర్తించినా, గుర్తించకపోయినా దైవత్వమనేటువంటిది సర్వులయందు వుంటుండాది. You are not one person, but you are three. The one you think you are; This is only 'Physical'. The one others think you are, means 'Mentally'. The one you really are, 'Atma'. అదే నిజమైన తత్త్వము. దానిని నీవు విచారణ చేయి. పరిశోధన చెయ్యి. దేహమే నీవనుకుంటున్నావు, నీవు దేహము కాదు. మనసే నీవనుకుంటున్నావు. నిద్రలో నీ మనసు ఎక్కడ వుంది? నీ యింద్రియములు ఎక్కడ

వున్నవి? యింద్రియములు కేవలము పనిముట్లు మాత్రమే. కన్ను చూస్తుంది, అని అనుకుంటున్నావు. కాదు; దానిలో తేజస్సు చేరివుంటుంది.

ఒక చిన్న ఉదాహరణ. మీరందరు యిక్కడ చేరియున్నారు. యిక్కడ నీ నేత్రములు, చెవులుంటున్నాయి. కాని, నీ మనసు 'యింటిదగ్గర పని యున్నది లేదా ఆఫీసుకు వెళ్లాలి', అని యోచిస్తున్నాది. అప్పుడు యిక్కడ నేను ఏమి చెప్పానో నీవు వినలేవు. చూడలేవు. యింద్రియములు యిక్కడ, మనసు అక్కడ. యింద్రియములు జడమైనటువంటివి. శరీరము ఒక టార్చిలైటువంటిది, నేత్రములు బల్బువంటివి. బుద్ధి కేవలము స్విచ్‌వంటిది. మనసు అనేది బ్యాటరీలవంటిది. టార్చిలైటు ఎంత కొత్తదైనప్పటికి బ్యాటరీలు లేనప్పుడు అది నిరుపయోగమైనటువంటిది. కాబట్టి మనసును సక్రమమైన మార్గములో ప్రవేశపెట్టాలి. మనము ఎంత ధనము సంపాయించినప్పటికిని, ఎంత చదువు చదివినప్పటికిని, ఎంత కీర్తిని సంపాయించినప్పటికిని మానసికశాంతిని ఎవ్వరుకూడను అందించలేరు. బజారులో దొరికేది కాదు. స్నేహితులు గిఫ్ట్‌గా యిచ్చేది కాదు. స్నేహితులనగా స్వార్థముతో వస్తున్నారు. నీ దగ్గర ధనమున్నంతవరకు వుంటారు, లేకపోతే పోతారు. గుడ్‌బైకూడా చెప్పరు. నిజమైన స్నేహితుడనగా భగవంతుడు మాత్రమే. అతను ఎల్లప్పుడు నీతోనే వుంటాడు.

**అహంకారమును నిర్మూలించినప్పుడే భక్తి పెరుగుతుంది**

ప్రతి విషయమునందు 5Ds నేను చెప్తుంటాను. ఏ రంగములోనైనా గాని వీటిని నిత్యము అనుసరిస్తే మనము శాంతిగా వుంటాము. Dedication అంటే అహంకారాన్ని నిర్మూలనం చెయ్యాలి. అప్పుడే Devotion పెరుగుతుంది. Descrimination అయిన తరువాతనే Discipline. దీనిలో ఆరితేరినప్పుడే Determination వస్తుంది. Devotion అంటే కేవలము జపము, పూజలు చేయటం కాదు. మీరు చేసిన ప్రతి పనిమీద concentration చేయటమే. Work is Worship Duty is GOD. Duty మనము చక్కగా చేయాలి. మన పని మనము సక్రమముగా చేయటంలేదు. అందువలననే మనలో అశాంతి పెరిగిపోతున్నది. అదే మనకు సాక్షి. కాబట్టి, మనకు ఆత్మవిశ్వాసము కావాలి. ఎప్పుడు self

srisathyasaivachanamrutam

confidence వస్తుందో అక్కడ self satisfaction వుంటుంది. ఎక్కడ self satisfaction వుంటుందో అక్కడ self sacrifice. ఎక్కడ self sacrifice వుంటుందో అక్కడ self realisation. వీటన్నింటికి punishment కూడా వుండాది. ఆవేశములో, అనాలోచనతో మనము తప్పులు చేస్తుంటాము. ఎవరు చేసిన పొరపాటునకు, తప్పునకు వారిలో పశ్చాత్తాపము రావాలి, ప్రాయశ్చిత్తము చేసుకోవాలి. అంతేకాదు, వాటిని మరల చేయకూడదు. అదే self punishment. ఈ self punishment గాని లేకపోతే మానవుడు పూర్తిగా అథఃపతనము అయిపోతాడు. Judgement లోపల తప్పుచేసిన వారిని కొందరిని శిక్షిస్తుంటారు. అది ఎందుకోసం? 'తస్మాత్ జాగ్రత, జాగ్రత' అని ఇతరులు ఎవరుకూడను తప్పు చేయటానికి భయపడాలి. కాబట్టి, మనకు Law అవసరం. యీనాడు జగత్తులోపల Law & Order పూర్తిగా పోయింది. తప్పునకు శిక్ష వుండాలి. శిక్షలు ఎందుకనగా భవిష్యత్తులో అభివృద్ధికొరకు. అప్పుడు మన చదువు, జీవితము సార్థకమవుతుంది. మనము క్రమశిక్షణలో వుండాలి. ఎప్పటికిని మనలో జాతిమత భేదములు రాకూడదు. Caste of Humanity, Religion of Love. ఎవ్వరిని మనము ద్వేషించరాదు. ఇవే మనకుండవలసిన ఆదర్శములు. ఏవో కొన్ని భేదములు రావచ్చును. కాని, మనము వ్యక్తిని ద్వేషించరాదు. అదే discrimination.

**డిగ్రీకొరకు ప్రాకులాడటం కాదు, మానవత్వాన్ని పెంచుకో!**

వ్యక్తినుండి కుటుంబమునకు, కుటుంబమునుండి సమాజమునకు, సమాజములోపల మానవతావిలువలను అభివృద్ధి చేసుకునిరావాలి. అప్పుడు దేశమునందు శాంతి వస్తుంది. 'సమస్త లోకాః సుఖినోభవన్తు' అనే విశాలభావము పెంచుకోవాలి. యీనాడు లోకములో కేవలము స్వార్థము, స్వార్థము. Fish నీటిలో చేరి నీటినంతటిని శుభ్రం చేస్తుంది. యీ selfish అనేది society లో చేరి అంతటిని dirty చేస్తుంది. మనం Fish కంటె హీనమా? కాదు, కాదు. మనం సమాజములో ఆదర్శ జీవితాన్ని అందించాలి. అందుకే నేను చెబుతుంటాను, 'డిగ్రీకొరకు ప్రాకులాడటంకాదు; మానవత్వాన్ని పెంచుకో!' అని. అందరిని భగవంతుని బిడ్డలుగా భావించుకో! అదే Unity in Diversity.

**Stars are many, but sky is one**



srisathyasai vahini amrutham

**Jewels are many, but gold is one**
**Beings are many, but earth is one**

ఈ విధమైనటువంటి భావములతో అందరు మెలిగినట్లయితే భారతదేశము నిత్యకళ్యాణము పచ్చతోరణముగా కళకళలాడుతుంది. Human Values తో బాటు మిగిలిన subjects నేర్చుకో. Botany వున్నది, అనగా వృక్షశాస్త్రము. మన దేహమే ఒక వృక్షము. Relations are branches. Thoughts are flowers. Desires are fruits. Root is Character. Root అనే character లేకపోతే వృక్షము ఎండుకట్టెగా మారిపోతుంది. పైస్థాయిలో character ను, క్రిందిస్థాయిలో ఆత్మవిశ్వాసమును అభివృద్ధిచేసుకోవాలి. అదే నిజమైన foundation. ఈ విధమైనటువంటి సత్యాన్ని మనము పిల్లలకు బోధించాలి. ముఖ్యముగా మనము నేర్చుకోవలిసినది proper study of mankind is man. Thoughts, words, action ఏకత్వము చేసుకోవాలి. స్వార్థమును కొంతవరకు తగ్గించుకోవాలి. మానవతా విలువలను పెంచుకోవాలి.

**సత్సంగములో ప్రవేశించినప్పుడే general knowledge పెరుగుతుంది**

కొంతమంది విద్యావంతులుగా వుంటుంటారు; కాని general knowledge వుండదు. మనము 'ఏకాలములో, ఏవిధముగా, ఎలా మాట్లాడాలి' అనే common sense, general knowledge ద్వారా నేర్చుకోవాలి. దీనికి ఒక చిన్న ఉదాహరణ. న్యూటన్ అనే గొప్ప సైంటిస్టు. భూమికి ఆకర్షణ శక్తి వున్నది అని మొట్టమొదట కనుగొన్నవాడు. అతడు ఒక పిల్లిని పెంచుతుండేవాడు. ప్రతిరోజు ఆ పిల్లి ఇతని రూములోనికి రావాలని అరుస్తూవుండేది. ఇతనికి ఇబ్బందిగా వుండేది; కాని ఆ పిల్లితో చాలా అనుబంధము వుండేది. అతను వెళ్ళి తలుపు తెరవటం, పిల్లి రావటం జరుగుతూవుండేది. ఇది కష్టమనిపించి పిల్లి వెళ్ళి రావడానికి వీలుగా ఆ తలుపుకు ఒక రంధ్రమును చేయించాడు. ఆ పిల్లికి పిల్ల పుట్టింది. ఒకరోజు carpenter ను పిలిచి పిల్లి పిల్లకొరకు వేరే ఒక రంధ్రము చేయమన్నాడు. అప్పుడు ఆ carpenter చెప్పాడు, 'సార్ ఒకే రంధ్రములోనుండి ఒకటి తరువాత ఒకటి వెళ్ళవచ్చుకదా! వేరొక రంధ్రము అవసరములేదు'. అరే! అప్పుడు న్యూటన్ 'ఆ carpenter కి వున్న తెలివితేటలు నాకు లేవే', అని అనుకున్నాడు. ఒక్కొక్కరు ఒక్కొక్క

sri sathyasai vachanamrutam

కోణములో ఆలోచిస్తారు. knowledge is awareness of life. కాబట్టి అన్నీ మనము తెలుసుకోవాలి. ఆధ్యాత్మికము, నైతికము, ధార్మికము అన్ని తెలుసుకోవాలి. యీనాడు పెద్దలు ఒకే విధముగా పోతున్నారు. కాబట్టి అశాంతికి గురి అవుతున్నారు. ఆధ్యాత్మికమునుకూడా అర్థము చేసుకోవాలి. సత్సంగములో ప్రవేశించాలి. అప్పుడే మనకు general knowledge పెరుగుతుంది.

**నిజమైన విద్యకు మానవత్వమే గీటురాయి**

ప్రేమస్వరూపులారా! మీకు ఈ విషయములన్ని తెలియనివి కాదు. కాని అందరిలో మరల మరల చర్చిస్తే నేర్చుకోవటానికి వీలుంటుందని చెప్పాను. ముఖ్యముగా మనము దేశముయొక్క అభివృద్ధిని చూడాలి. విశాలమైన భావాన్ని పెంచుకోవాలి. ఐకమత్యముతో వుండాలి. ప్రేమను పెంచుకుంటూ రావాలి. కాని తెంపుకుంటూ వస్తున్నాము. నా ఉద్దేశ్యములో ప్రేమకు మించినటువంటి విద్య, జ్ఞానము, శక్తి మరొకటిలేదు. Live in Love, Love is GOD. Love is selflessness, Self is lovelessness. ఈ తత్త్వాన్ని మనము అభివృద్ధి చేసుకోవాలి. ఎవ్వరికి మనము ఆహ్వానము పంపలేదు. కాని, యీనాడు యిక్కడకు ఇంతమంది రావటానికి కారణము యేమిటి? ప్రేమయే దీనికి కారణము. నాకు కావలిసినది ప్రేమ మాత్రమే! ఆ ప్రేమచేతనే అందరు ఆకర్షితులౌతున్నారు. ప్రేమ అనేది అయస్కాంతము. కనుక మీరందరు ఒకరికొకరు సహకరించుకొని సమాజములోపల యువతకు సరియైన ఉత్సాహప్రోత్సాహములను అందించాలని నేను ఆశిస్తూ, ఆశీర్వదిస్తూ నా ప్రసంగాన్ని విరమిస్తున్నాను. అదే నిజమైన విద్య. విద్య యొసగును వినయము, అహంకారము కాదు. We cannot always oblige, but speak always obligingly. ఈ విధమైనటువంటి మార్గాన్ని మనము అవలంభించాలి. Humanity is the hallmark of real Education. దీనికి తొందరపడనక్కరలేదు, శాంతముగా, నిదానముగా పోవాలి. Dont worry; donot be in a hurry. భారతదేశములో ఈ విధముగా ప్రతివ్యక్తి ఆదర్శముగా తయారుకావాలి. అప్పుడే జగత్తులో ఆనందాన్ని అనుభవించగలము.

**(తేదీ. 19-3-1988న భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారి దివ్యోపన్యాసము)**

sri sathyasaivachanamrutam